క్లుప్తంగా

నేడు దస్నాపూర్‌లో సామూహిక వివాహాలు

ఇంద్రవెల్లి: మండలంలోని దస్నాపూర్ గ్రామంలో మంగళవారం శ్రీశ్రీ సంత్ సద్గురు పూలాజీ బాబా ధ్యాన్ మందిరంలో అండ్ ఆదివాసీ సేవా సంఘం ఆధ్వర్యంలో సామూహిక వివాహాలు నిర్వహించనున్నట్లు సంఘం జిల్లా అధ్యక్షుడు ముఖడే విష్ణు సోమవారం విలేకరులకు తెలిపారు. సామూహిక వివాహ వేడుకకు ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ హాజరు కానునట్లు పేర్కొన్నారు. బంధువులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై నూతన వధువరులను ఆశీర్వదించాలని కోరారు.

సామూహిక వ్రతాలు



సామూహిక వ్రతాలు చేస్తున్న మహిళలు

ఆదిలాబాద్: హోలీ పౌర్ణమిని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని శ్రీ రమా సత్యనారాయణ దేవాలయం మంగమఠంలో సోమవారం సామూహిక సత్యనారాయణ వ్రతాలు నిర్వహించారు. ఆలయ అర్చకుడు వైభవ్ శర్మ సామూహిక వ్రతాలను జరిపించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు.

అయ్యప్ప ఆలయంలో పూజలు



పాల్గొన్న భక్తులు

ఆదిలాబాద్‌రూరల్: ఆదిలాబాద్ పట్టణ శివారులోని ఆదిలాబాద్ రూరల్ మండలంలో గల బేల్లూరి అయ్యప్ప స్వామి ఆలయంలో సోమవారం అయ్యప్ప స్వామి జన్మదిన వేడుకలను మూర్తి గురు స్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా గణపతి హోమం, అయ్యప్ప స్వామికి నవకల్ప అభిషేకం, మహా హారతి, అన్నదానం నిర్వహించారు. ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కుంభోజి సూర్యకాంత్, దాముక రవి, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మూల మలుపులు.. మృత్యు పిలుపులు



నక్కలవాడ వద్ద మూలమలుపు

బోథ్: బోథ్ మండల కేంద్రం నుంచి మర్లపెల్లి గ్రామం వైపు వెళ్లే దారిలో మూల మలుపులు ప్రమాదకరంగా మారాయి. మూలమలుపుల వద్ద ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. అధికారులు కనీసం సూచిక బోర్డులు కూడా ఏర్పాటు చేయలేదు. దీంతో వాహనదారులు తరచూ ప్రమాదానికి గురవుతున్నారు. వెంటనే మూల మలుపుల వద్ద సూచిక బోర్డులు, స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

చైర్మన్‌కు ఆహ్వానం

ఖానాపూర్: పట్టణంలో ఈనెల 26 నుంచి నిర్వహించే ఎల్లమ్మ ఆలయ వార్షికోత్సవానికి రావాలని కోరుతూ గౌడ సంఘం నాయకులు సోమవారం మున్సిపల్ చైర్మన్ చిన్నం సత్యంకు ఆహ్వానపత్రిక అందజేశారు. మంగళవారం నుంచి జరిగే ఉత్సవాల్లో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు చిన్న నర్సాగౌడ్, బుర్ర రాజారాం, శంకర్‌గౌడ్, కాశారపు మల్లేశ్‌గౌడ్, దుర్గం వెంకాగౌడ్, గణేశ్ తదితరులు ఉన్నారు.

'ప్రభుత్వ నిర్ణయం హర్షనీయం'

ఖానాపూర్: పేద ప్రజలు నిర్మించుకునే ఇళ్ల కోసం ఉచితంగా ఇసుకను అందించాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించి ఉత్తర్వులు జారీ చేయడం హర్షణీయమని ఆ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు బానావత్ గోవింద్ అన్నారు. సోమవారం పట్టణంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రెక్కాడితే గాని డొక్కాడని పేదలకు ఇసుక భారం నుంచి ఉపశమనం కల్పించిన సీఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

శిక్షణ సద్వినియోగం చేసుకోవాలి

ఖానాపూర్: నేషనల్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో గ్రామాభివృద్ధి ప్రణాళిక పథకం కింద ఇస్తున్న వృత్తి, సాంకేతిక శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని సంస్థ బ్లాక్ మేనేజర్ మాలావత్ గణేశ్ అన్నారు. ఖానాపూర్ మండలంలోని పలు గ్రామాల్లో ఆయన అవగాహన కల్పించి మాట్లాడారు. కుట్టు మిషన్, ఎంబ్రాయిడరీ, మగ్గంవర్క్, కంప్యూటర్, ఎలక్ట్రీషన్, వెల్డింగ్, మోటార్ వైండింగ్, వైర్‌మాన్ తదితర కోర్సులు ఉన్నాయన్నారు.

ఘనంగా హోలీ వేడుకలు



తలమడుగు: కేరింతలు కొడుతున్న చిన్నారులు



ఉట్నూర్‌రూరల్: హోలీ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు

జిల్లా వ్యాప్తంగా హోలీ వేడుకలను సోమవారం ఘనంగా జరుపుకున్నారు. చిన్నపెద్ద తేడా లేకుండా ఒకరిపై ఒకరూ రంగులు చల్లుకొని హోలీ శుభాకాంక్షలు చెప్పుకున్నారు. రైతులు తమ పొలాలకు వెళ్లి దేవతలకు నైవేద్యం సమర్పించారు. ఊట్నూర్ మండల కేంద్రంలో జెడ్పీ చైర్మన్ జనార్దన్, కల్లూరిగూడలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్ హోలీ వేడుకల్లో పాల్గొన్నారు. నేరడిగొండ మండలంలోని ఎమ్మెల్యే అనిల్‌జాదవ్ నివాసానికి నాయకులు చేరుకొని రంగులు చల్లి హోలీ శుభాకాంక్షలు తెలిపారు. ఆయా గ్రామాల్లో యువత నృత్యం చేస్తూ.. సందడిగా గడిపారు.

– సాక్షి, నెట్‌వర్క్



తాంసి: హోలీ వేడుకల్లో పాల్గొన్న యువకులు, పెద్దలు



బోథ్: హోలీ సంబురాల్లో యువకులు



బేల: చంపెల్లిలో..



ఇంద్రవెల్లి: హోలీ ఆడుతున్న ప్రజలు



ఇచ్చోడ: విద్యార్థినిలతో హోలీ జరుపుకుంటున్న జీసీడీవో మెస్రం ఛాయ



ఆదిలాబాద్‌రూరల్: హోలీ వేడుకల్లో కాంగ్రెస్ నాయకులు, చిన్నారులు



నేరడిగొండ: రంగులు పూస్తున్న నేరడిగొండ ఎమ్మెల్యే అనిల్ జాదవ్



యవకులు కేరింతలు



సెల్ఫీ తీసుకుంటున్న యువకులు



బజార్‌హత్నూర్‌లో..



నృత్యం చేస్తున్న యువతులు



ఉట్నూర్‌రూరల్: పాల్గొన్న జెడ్పీ చైర్మన్ జనార్దన్



అంగన్‌వాడీ కేంద్రంలో..



నేరడిగొండ: హోలీ వేడుకల్లో నేరడిగొండ గ్రామస్తులు



తాంసి: చిన్నారుల సందడి



ఆదిలాబాద్‌టౌన్: సంబురాల్లో న్యాయవాదులు



ఆదిలాబాద్‌టౌన్: హోలీ సంబురాల్లో నాయకులు

నేలకొరిగిన జొన్న పంట



గోట్కూరిలో నేలకొరిగిన జొన్న

తాంసి: వారం రోజులుగా మండల వ్యాప్తంగా ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురుస్తున్నాయి. దీంతో పంటలు దెబ్బతింటున్నాయి. చేతికి వచ్చిన పంటలు నేలకొరగడంతో రైతులు నష్టపోతున్నారు. మండలంలోని గోట్కూరి గ్రామ శివారులో సాగుచేసిన జొన్న నేలకొరిగింది. పెట్టిన పెట్టుబడి కూడా రాలేని పరిస్థితి ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

శిథిలావస్థలో డీఆర్ డిపో



శిథిలావస్థకు చేరిన డిపో

బేల: మండలంలోని సైద్‌పూర్ గ్రామంలోని ఐటీడీఏ జీసీసీ పరిధిలో ఏళ్ల క్రితం నాటి రేషన్ సరుకుల పంపిణీ చేసే డీఆర్ డిపో భవనం శిథిలావస్థకు చేరింది. గోడలకు బీటలు వారాయి. భవనం లోపల సీసీస్లాబ్ పారం కిందికి కుంగింది. భవనం ఎప్పుడు కూలిపోతుందోనని ఆందోళన చెందుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి, డీఆర్ డిపోకు నూతన భవనం మంజూరు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

వృథాగా విద్యుత్ స్తంభాలు



గణేష్‌పూర్‌లో విద్యుత్ స్తంభాలు

బేల: మండలంలోని ఏజెన్సీ ప్రాంతంలోని గణేష్‌పూర్ శివారులో త్రీఫేజ్ విద్యుత్ సరఫరా కోసం వేయాల్సిన విద్యుత్ స్తంభాలు గతేడాది నుంచి వృథాగా ఉన్నాయి. పనులు చేపట్టాలని విద్యుత్ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా.. అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు.

ఏడాదిగా పునాది దశలోనే..

- రూ.1.56 కోట్ల వ్యయంతో పీహెచ్‌సీ భవనం
- ముందుకు సాగని పనులు
- పట్టించుకోని అధికారులు

బేల: మండల కేంద్రంలోని నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనం నిర్మాణం పనులు ఇంకా పునాది దశలోనే ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వం నిధులు రూ. 1.56 కోట్ల వ్యయంతో భవనం నిర్మాణం చేపడుతున్నారు. ఆ పనులు పునాది దశలోనే ఉండి ముందుకు సాగడం లేదు. నత్తనడకన కొనసాగుతుండగా.. ఎప్పుడు పూర్తవుతుందోనని తెలియని పరిస్థితి. ఇదిలా ఉండగా.. నాలుగేళ్ల క్రితం పాత భవనం పూర్తి ప్రమాదకర శిథిలావస్థను గుర్తించిన అప్పటి కలెక్టర్ సిక్తా పట్నాయక్ ప్రత్యేక చొరవతో ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు పీహెచ్‌సీ నిర్వహణను తాత్కాలికంగా 2022 జూలైలో ఐకేపీ కార్యాలయం భవనంలోకి మార్చారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు ప్రజలకు వైద్య సేవలు ఇరుకు భవనంలోనే కొనసాగుతున్నాయి.

కొనసాగుతున్న పనులు..

రెండేళ్ల క్రితం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన భవనం కోసం పంచాయతీ రాజ్ రాఖ పరిధి కింద కేంద్ర ప్రభుత్వం నిధులు రూ.1.56 కోట్లు మంజూరయ్యాయి. సాంకేతిక ప్రక్రియ పూర్తయి, గతేడాది క్రితం టెండర్ ప్రక్రియ నిర్వహించారు. అప్పటి ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న 2023 మార్చి 19న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవన నిర్మాణానికి భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. దీంతో పాటు ఏప్రిల్ నెల ప్రారంభంలో ఈ భవన నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. అప్పటి నుంచి ఇప్పటి వరకు పనులు కొనసాగుతున్నాయి.

నిధులు ఉన్నా.. పనులు సున్నా..

మండల కేంద్రంలోని నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనం నిర్మాణ పనులను జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్‌హెచ్‌ఎస్‌ఆర్‌సీ) అధికారులు సుబ్రమణ్యం, జాబిర్, భట్‌లు గతేడాది మేలో పరిశీలించారు. భవన నిర్మాణం కోసం నిధులు పుష్కలంగా ఉన్నాయని, కనీసం 50 ఏళ్ల భవిష్యత్ ఉండేటట్లు నిర్మాణం చేయించాలని జిల్లా పంచాయతీ రాజ్ శాఖ అధికారులకు ఆదేశించారు. కాగా ఏడాది వరకు పూర్తి చేయాల్సిన నిర్మాణ పనులు ఇంకా పునాది దశ దాటడం లేదు. నిర్మాణం ఎప్పుడు పూర్తవుతుందో ప్రశ్నార్థకంగా మారిందని స్థానికులు అంటున్నారు. ఇకనైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి, భవన నిర్మాణ పనులు పూర్తయ్యేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.



అసంపూర్తిగా బేలలో పీహెచ్‌సీ భవన నిర్మాణ పనులు

ఐకేపీ భవనంలోనే సేవలు



మండల కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానాను ఏడాదిన్నర క్రితం వైద్య సేవల కోసం ఐకేపీ భవనంలోకి మార్చారు. ఇంకా అక్కడే వైద్య సేవలు కొనసాగుతున్నాయి. ఇతర గ్రామాల ప్రజలు దవాఖానా ఎక్కడ ఉందో తెలియక ఇబ్బంది పడుతున్నారు.

– ప్రపుల్, సిర్సన్న

కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వీడాలి



మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన భవనం నిర్మాణ పనులు ఏడాదిగా కొనసాగుతున్నాయి. ఇంకా పునాది దశలోనే ఉన్నాయి. ఆడపా, దడపా చేపట్టడంతో ఏమాత్రం ముందుకు సాగడం లేదు. పనులపై కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వీడాలి.

– ఉర్వతే కిషోర్, బేల

పూనగూడలో నీటికి కటకట

ఆదిలాబాద్ రూరల్ మండలంలోని పూనగూడ గ్రామంలో తీవ్ర నీటి ఎద్దడి నెలకొంది. కనీస అవసరాలకు నీరు దొరకని పరిస్థితి నెలకొంది. ఇటీవల సీసీరోడ్లను ప్రారంభించినా.. నీటి ఎద్దడి కారణంగా అసంపూర్తిగా వదిలేశారు. అలాగే ప్రారంభించిన ఇళ్లను కూడా నిర్మాణాలు చేపట్టకుండా మధ్యలో నిలిపివేశారు.

– సాక్షి, ఫొటోగ్రాఫర్, ఆదిలాబాద్



నీటి కొరతతో నిలిచిన సీసీరోడ్డు పనులు

పశువులకు అందని వైద్యం

- గాలికుంటు వ్యాధితో బక్కచిక్కి పోతున్న ఎడ్లు, ఆవులు
- కాలి డెక్కెలకు పుండ్లు
- ఆందోళన చెందుతున్న పశుపోషకులు
- పట్టించుకోని వెటర్నరీ వైద్యులు



బక్కచిక్కిపోతున్న పశువులు

ఆదిలాబాద్‌రూరల్: ఆదివాసీ గిరిజన గ్రామాల్లో అధిక శాతం వ్యవసాయం, పాటు పాడి పశువులపైనే ఆధారపడి జీవనం సాగిస్తారు. మండలంలోని పలు గ్రామాలలోని పశువులు అనారోగ్యాల బారిన పడుతున్నాయి. వాటికి సకాలంలో వైద్యం అందడం లేదు. పశువైద్యాధికారులు కనీసం అటు వైపు కన్నెత్తి చూడడం లేదు. గత కొన్ని నెలలుగా ఇన్‌చార్జి పశు వైద్యాధికారి ఉండడంతోనే పరిస్థితి నెలకొందని మండలంలోని పలు గ్రామాలకు చెందిన పశు పోషకులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి మండలంలోని పశువులకు వైద్యం అందేలా చూడాలని కోరుతున్నారు.

బక్కచిక్కిపోతున్న ఎడ్లు, ఆవులు

మండలంలోని మారుమూల గిరిజన గ్రామమైన అసోదా గ్రామ పంచాయతీ పరిధిలో గల పూనగూడలో 60 ఎడ్లు, 75 వరకు పశువులు, 200 వరకు మేకలు ఉన్నాయి. గత కొన్ని రోజులుగా గ్రామంలోని ఎడ్లకు, మరికొన్ని ఆవుల డెక్కెలకు (ఆర్థో వైరస్ సోకింది) పుండ్లు అయ్యాయి. దీంతో అవి నడవలేని పరిస్థితి. అటవీకి వెళ్లి మేత తినకపోవడంతో బక్కచిక్కిపోతున్నాయి. దీంతో పశుపోషకులు ఆందోళన చెందుతున్నారు.

పొంచి ఉన్న ప్రమాదం

ఆర్థో వైరస్ (గాలికుంటు వ్యాధి) ప్రధానంగా పశువుల డెక్కెలకు, నోటిలో పుండ్లు అవుతాయి. దీంతో మేత తినలేకపోతాయి. ఈవ్యాధి సోకిన పశువు, ఎడ్లకు సకాలంలో వైద్య చికిత్సలు చేయకపోతే ఇతర పశువులకు సోకే ప్రమాదం ఉందని పశువైద్యులు పేర్కొంటున్నారు. పాలు ఇచ్చే పశువులలో పాల దిగుబడి కూడా తగ్గే అవకాశం ఉందని వైద్యులు చెబుతున్నారు.

ఇంటి దగ్గరే ఉంటున్నాయి



ఎడ్ల కాళ్ల డెక్కెలకు పుండ్లు అయ్యాయి. దీంతో అవి నడవలేకపోవడంతో అడవికి మేతకు వెళ్లాలేక 25 రోజుల నుంచి ఇంటి దగ్గరే ఉంటున్నాయి. మేత తీసుకువచ్చి ఇంటి దగ్గరనే పెడుతున్నాం. ఎడ్ల కాళ్ల పుండ్లు తక్కువ కావాలని దేవుడిని మొక్కుకున్నాం.

– బీర్‌షేవ్, పశుపోషకుడు, పూనగూడ

నడవలేకపోతున్నాయి



ఎడ్ల కాళ్లకు పుండ్లు అయి నడవలేకపోతున్నాయి. దీంతో ఇంటి వద్దే ఉంచాం. మా ఊరిలో వేసవిలో నీళ్ల దొరకడం కష్టముంది. వాటి దాహార్తి తీర్చేందుకు 4 కిలో మీటర్ల నుంచి నీళ్ల తెచ్చి తాపుతున్నాం. పశువులకు వైద్యం చేసేందుకు ఎవరూ రావడం లేదు.

– ఈశ్వర్, పశుపోషకుడు, పూనగూడ

అన్నదానం

ఎదులాపురం: రిమ్స్ ఆస్పత్రిలో రెడ్డి యువత ఆధ్వర్యంలో సోమవారం అన్నదానం నిర్వహించారు. అన్నదాత పన్నాల బొమ్మ రెడ్డి, రెడ్డి మహిళా అధ్యక్షురాలు వెంకటమ్మ, ఓసి మహిళా సంఘం అధ్యక్షురాలు అల్లూరు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.